GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టీ-మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్

కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నిబంధనలు ప్రకారం మీడియా (యూట్యూబ్‌లు, వెబ్‌సైట్‌లు, ఈ పేపర్స్ తదితర) గుర్తింపు కోసం చట్టపరమైన ఇబ్బంది లేకుండా అవసరం అయిన సర్టిఫికేట్ల దరఖాస్తులు ప్రాసెసింగ్ చేయబడును.

టీ- మీడియా ఆన్‌లైన్ సర్వీసెస్ : 8500515365

సంపుటి : 6 | సంచిక : 219 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 25-03-2024 | పేజీలు : 3

50 ఎకరాల వెంచర్‌కు రైతుబంధు

'నందనం ఇన్ ఫ్రా' పేరుతో ప్లాట్ల విక్రయం - వ్యవసాయ భూములుగానే రికార్డులు

టీ మీడియా, మార్చి 24,మంచిర్యాల బ్యూరో :

జిల్లాలో రియల్ ఎస్టేట్ వెంచర్ కు కూడా రైతుబంధు అందుతున్నది.జిల్లాలోని భీమారం మండలం గొల్లవాగు ప్రాజెక్టు సమీపం లో కొందరు రియల్టర్లు 15,16,17తో పాటు మరికొన్ని సర్వే నంబర్లలో దాదాపు 50 ఎకరాలు కొనుగోలు చేశారు. రెండేండ్ల కిందట 'నందనం ఇన్ఫ్రా' పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేశారు.5 గుంటల చొప్పున ప్లాట్లు చేసి రూ.18 లక్షలకు అమ్ముతున్నారు. అంటే గజానికి రూ.3 వేలు, గుంటకు రూ.3.60 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. అయితే ఆ ప్లాట్లను కొనుగోలుదారులకు వ్యవసాయ భూముల కిందనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. నాలా కన్వర్షన్చేయకపోవడం వల్ల వాళ్లకు రైతుబంధు స్కీమ్కింద పెట్టుబడి సాయం అందుతోంది.

లక్షలు పెట్టి ఇక్కడ ప్లాట్లు కొంటున్న ప్రభుత్వ, ప్రైవేట్, సింగరేణి ఉద్యోగులు, బడా వ్యాపారులు, డాక్టర్లు కూడా రైతులుగా గుర్తింపు పొంది రైతుబీమాకు అర్హులవుతున్నారు. కాగా, గొల్లవాగు ప్రాజెక్టుకు వెళ్లే రోడ్డును వెంచర్కు వాడుకుంటున్నారు. వెంచర్కుందు భాగంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి వెంచర్లోకి రోడ్డు వేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మాజీ మంత్రి పేరుతో...

ఈ వెంచర్నిర్వాహకులు ఓ మాజీ మంత్రిపేరును వాడుకుంటున్నారు. ఆ మాజీ మంత్రి తమ బంధువని చెబుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ వెంచర్పై ఫిర్యాదులు రావడంతో అప్పటి మంచిర్యాల ఆర్డీవో దాసరి వేణు విచారణకు వెళ్లారు. కొంతమంది బీఆర్ఎస్ లీడర్లు జోక్యం తో విచారణ ఆగింది. నేటికీ అక్రమమా, సక్రమమా అన్న ది తెల్చ లేదు.

అదే బాటలో మరికొన్ని

రియల్ వెంచర్ లు తో పాటు సాగు కూడా చేయని భూములు కు కూడా జిల్లా లో రైతు బంధు వేస్తన్న ట్లు గా తెలిసింది. హైవే ని భూతద్ధం లో చూపి అక్రమార్కులు అనుమతులు లేని వెంచర్ లు వేసి అమాయకులు కు ప్లాట్లు అంట గడుతున్నరు.

పదో పరీక్షల్లో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన 7గురిపై కేసు

టీ మీడియా, మార్చి 24, కూసుమంచి :పదో తరగతి పరీక్షల్లో నిబంధనల ఉల్లంఘనకు ఏమాత్రం ఉపేక్షించేది లేదని జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాటి పదో తరగతి గణిత పరీక్షా సమయంలో కూసుమంచి మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా 144 సెక్షన్ విధించినను, పరీక్షా కేంద్రం వద్ద తిరుగాడుతూ, పరీక్షా నిర్వహణలో ఆటంకాలు కలిగించిన తేజావత్ రిషి అరవింద్, బానోతు మంగులాల్, రెడ్డిమల్ల గణేష్, రెడ్డిమల్ల ధనుష్, ఇంతియాజ్ అహ్మద్, ఎండి. ఆర్నద్ అహ్మద్, కొక్కిరేని సీతారాములు పై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వెంకట్ రెడ్డి ఫిర్యాదు మేరకు కూసుమంచి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా సమయాల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉల్లంఘన, తెలంగాణ పబ్లిక్ పరీక్షలు యాక్ట్ 25 ఆఫ్ 1997 లో సూచించిన మాల్ ప్రాక్టీస్, ఎటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డ కఠిన చర్యలు ఉంటాయని జిల్లా విద్యాధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

మాజీ ఎంపీ సంతోష్ పై భూ కబ్జా యత్నం కేసు

నవయుగ కంపెనీ ప్రతినిధి పిర్యాదు

టీ మీడియా, మార్చి 24,హైదరాబాద్: టీ మీడియా, మార్చి 24,హైదరాబాద్: భారాస నేత, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌పై కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లో భూమి కబ్జాకు యత్నిస్తున్నారంటూ నవయుగ కంపెనీ ప్రతినిధి చింతా మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంతోష్‌తో పాటు పాటు లింగారెడ్డి శ్రీధర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. సర్వే నంబర్ 129/54లో 1350 చదరపు గజాల స్థలాన్ని నవయుగ సంస్థ కొనుగోలు చేసింది. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈనెల 21న కంపెనీ ప్రతినిధి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో 400, 471, 447, 120బి రెడ్‌విత్ 34ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

రాజకీయ దురుద్దేశంతోనే కేసు

బంజారాహిల్స్‌లో తనపై నమోదైన కేసుపై భారాస ఎంపీ సంతోష్ కుమార్ స్పందించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు నమోదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. "షేక్‌పేటలోని సర్వే నెంబరు 129/54లో ఉన్న 904 చదరపు గజాల ఇంటి స్థలాన్ని శ్యామ్‌సుందర్ ఫుల్జాల్ నుంచి 2016లో రూ.3.18 కోట్లకు కొనుగోలు చేశా. సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్‌శాఖ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియ జరిగింది. ఫోర్జరీ అనే మాటకు తావులేదు.. అదంతా అవాస్తవం. ఎనిమిదేళ్లుగా ఎలాంటి న్యాయవివాదం తలెత్తలేదు. ఒక వేళ న్యాయపరమైన అంశాలు ఉంటే ముందుగా నాకు లీగల్ నోటీసు ఇచ్చి వివరణ కోరాలి. ఫోర్జరీ చేశామని పోలీస్ స్టేషన్‌లో ఎలా ఫిర్యాదు చేశారు. న్యాయపరంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా" అని తెలిపారు....

31న ఇండియా కూటమి మెగా మార్చి

-అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కి నిరసన

టీ మీడియా, మార్చి 24,దిల్లీ: ఆప్ అధినేత, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ విపక్ష 'ఇండియా' కూటమి మెగా మార్చ్‌కు సిద్ధమైంది. దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మార్చి 31న కేజ్రీవాల్‌కు సంఘీభావంగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపింది. విపక్ష కూటమిలో ఉన్న కాంగ్రెస్, ఆప్‌లు దిల్లీలో ఆదివారం సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించాయి. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆప్.. తాము చేపట్టబోయేది రాజకీయ సభ కాదని పేర్కొంది.

రాజకీయ నాయకులను బెదిరింపులకు గురిచేయడంతోపాటు విపక్షాల అడ్డు తొలగించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటోందని ఆప్ నేత, దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ మండిపడ్డారు. ఝార?ండ్‌లో హేమంత్ సోరెన్, బిహార్‌లో తేజస్వి యాదవ్‌లపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. కేజ్రీవాల్ కుటుంబాన్ని గృహ నిర్బంధం చేయడంతోపాటు, ఆప్ కార్యాలయాన్నీ సీజ్ చేశారని పేర్కొన్నారు. దిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్ సింగ్ లవ్లీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రులను అరెస్టు చేయడం, రాజకీయ పార్టీల ఖాతాలను నిలిపివేయడం ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలపై విపక్ష పార్టీలు కలిసి పోరాడతాయని స్పష్టం చేశారు.

దిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టైన ముఖ్యమంత్రి కేజ్రీవాల్.. ఆదివారం జైలు నుంచే పాలన ప్రారంభించారు. దిల్లీకి మంచినీటి సరఫరా విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసినట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. దీనిని ఓ నోట్ రూపంలో జల మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్న ఆతిశీకు కేజ్రీవాల్ పంపించినట్లు సమాచారం. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆదివారం దిల్లీలో ఆప్ కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.

సోషల్, డిజిటల్ మీడియాపై కేంద్రం కొత్త రూల్స్

-ఫిర్యాదు ఉంటే, మూడు స్థాయిలలో విచారణ

-ఇతర దేశాల్లో ఆన్‌లైన్ కంటెంట్‌కు నియమాలు

టీ మీడియా, మార్చి 24, టెక్నికల్ ప్రతినిధి : సోషల్ మీడియా, డిజిటల్ న్యూస్ మీడియా. ఓ టి టి ప్లాట్‌ఫామ్‌లను నియంత్రించడానికి 2021 ఫిబ్రవరి 25 న భారత ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. దీని పేరు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియట్ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ 2021. ఈ కొత్త నిబంధనల కొత్త మార్గదర్శకాలు విడుదలై మూడు నెలలైంది. ఈ కొత్త నియమాలు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో ఒకసారి పరిశీలిద్దాం. ఇది కాకుండా, ఇతర ప్రధాన దేశాలలో ఆన్‌లైన్ కంటెంట్‌కు సంబంధించిన నియమాలు ఏమిటో కూడా తెలుసుకుందాం..

సోషల్ మీడియా..కొత్త నియమాలు

ఎవరిదైనా అభ్యంతరకరమైన ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే, ఫిర్యాదు వచ్చిన 24 గంటలలోపు దాన్ని తొలగించాల్సి ఉంటుంది.అభ్యంతరకరమైన, కొంటె ట్వీట్ లేదా సందేశం యొక్క మొదటి సృష్టికర్త గురించి కోర్టు లేదా ప్రభుత్వ సంస్థ సమాచారం అడిగితే, కంపెనీలు దానిని ఇవ్వాల్సి ఉంటుంది.కంపెనీలు మూడు నెలల్లో చీఫ్ కంప్లైయన్స్ ఆఫీసర్, నోడల్ కాంటాక్ట్ పర్సన్, రెసిడెంట్ గ్రీవెన్స్ ఆఫీసర్‌ను నియమించాల్సి ఉంటుంది. దీనికి భారతీయ పౌరులు మాత్రమే అర్హులు.తన ధృవీకరణను కోరుకునే వినియోగదారునికి సోషల్ మీడియా కంపెనీలు దానిని అందించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, ధృవీకరించబడిన ఖాతాకు ట్విట్టర్ బ్లూ టిక్ ఇస్తుంది. సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ లా నిపుణుడు విరాగ్ గుప్తా ప్రకారం, 'భారత నిబంధనలను పాటించని కంపెనీలు వాటిపై కొత్త నిబంధనల సెక్షన్ 7 కింద చర్యలు తీసుకోవాలి. మధ్యవర్తిత్వ నియమాలను పాటించని సంస్థల జాబితాను తయారు చేసి ప్రజలకు తెలియజేయడానికి ప్రభుత్వం ఆ సంస్థలపై హెచ్చరిక నోటీసు జారీ చేయాలి.

డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫాం..

డిజిటల్ న్యూస్ మీడియా యొక్క ప్రచురణకర్తలు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ), కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్రెగ్యులేషన్ యాక్ట్ జర్నలిస్టిక్ ప్రవర్తన నిబంధనల ప్రకారం ప్రోగ్రామ్ కోడ్‌కు కట్టుబడి ఉండాలి. ప్రెస్ కౌన్సిల్ వంటి స్వీయ నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం డిజిటల్ న్యూస్ మీడియా పబ్లిషర్స్‌ను కోరింది.

కొత్త నియమాలు

ఒటీటీ ప్లాట్‌ఫారమ్‌లు తప్పనిసరిగా కంటెంట్‌ను ఐదు వర్గాలుగా విభజించాలి. ప్రతి వర్గంలోని కంటెంట్‌పై అది ఏ వయస్సు వ్యక్తులకు అనేది తప్పనిసరిగా చూపించాలి. ఒటీటీ ప్లాట్‌ఫాం నుండి ఫిర్యాదు ఉంటే, మూడు స్థాయిలలో విచారణ ఉంటుంది. మొదట గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆఫీసర్, తరువాత స్వీయ-నియంత్రణ సంస్థ, ప్రభుత్వ పర్యవేక్షణ విధానం. దీనిని సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తుంది.

ఏమైంది?

అమెజాన్ ప్రైమ్ వీడియో, డిస్నీ హాట్‌స్టార్‌తో సహా చాలా ఒటీటీ ప్లాట్‌ఫాంలు ఈ నియమాన్ని అమలు చేశాయని సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ మరియు చిత్రనిర్మాత రవి బుల్లె చెప్పారు. ఇది అతను లేదా ఆమె ఎలాంటి కంటెంట్ చూడబోతున్నారో వీక్షకుడికి తెలియజేస్తుంది, కాని గ్రీవెన్ యొక్క రిడ్రెసల్ ఆఫీసర్ నియామకం, స్వీయ-నియంత్రణ సంస్థ గురించి ఇంకా వినబడలేదు. ముంబైలో ప్రస్తుతం లాక్డౌన్ కారణంగా కొత్త నియామకాలు,డాక్యుమెంటేషన్ ఉన్న పనులు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి.

ప్రపంచంలోని దేశాలలో

సింగపూర్:సింగపూర్‌లో, ఇన్ఫోకామ్ మీడియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఎండిఎ) అనే సంస్థ ఉంది, ఇది సర్వీసు ప్రొవైడర్లకు అవసరమైన లైసెన్స్‌లను ఇస్తుంది. అక్కడ ఉన్న అన్ని ఒటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు కంటెంట్ రేటింగ్ ఇవ్వడం చాలా ముఖ్యం. ఉదాహరణకు, ఏ వయస్సులో ఉన్నవారు దీన్ని చూడగలరు. అదనంగా, ఈ సంస్థ పరిమితం చేయబడిన కంటెంట్ యొక్క సమగ్ర జాబితాను జారీ చేస్తుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే, ఐఎండిఎ కంటెంట్‌ను తీసివేసి ప్లాట్‌ఫాంపై జరిమానాలు విధించవచ్చు.

అమెరికా:2019 లో, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల యొక్క కంటెంట్‌ను పర్యవేక్షించడానికి ఒక రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ ప్రతిపాదించబడింది. కాని యుఎస్ ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ప్రతిపాదిత నిబంధనలు అనవసరమైనవి మరియు స్థూలమైనవి అని పేర్కొన్నాయి. ఆన్‌లైన్ కంటెంట్‌ను నియంత్రించడానికి మరింత ఆచరణాత్మక నియమాలను ప్రవేశపెట్టాలని కమిషన్ కోరింది. ఈ విషయంపై ప్రస్తుతం యుఎస్‌లో చర్చలు కొనసాగుతున్నాయి.

ఆస్ట్రేలియా:ఆస్ట్రేలియన్ కమ్యూనికేషన్స్ అండ్ మీడియా అథారిటీ ఆస్ట్రేలియా సాంప్రదాయ మీడియా కోసం ఉంటుంది. ఇది డిజిటల్ మీడియా కోసం 'ఇ-సేఫ్టీ కమిషనర్' ను కలిగి ఉంటుంది. బ్రాడ్కాస్టింగ్ సర్వీసెస్ యాక్ట్, 1992 ప్రకారం కంటెంట్ నియంత్రించబడుతుంది. మార్గదర్శకాలు, ఫిర్యాదులు, పరిమితం చేయబడిన విషయాలకు సంబంధించిన సమాచారం ఈ చట్టంలో వివరంగా ఉంది.

యూరప్ :యూరోపియన్ యూనియన్‌లో ప్రస్తుతం ఎటువంటి నియంత్రణ లేదు, కాని అక్రమ ఆన్‌లైన్ కంటెంట్‌తో కఠినంగా వ్యవహరించడానికి కొన్ని సిఫార్సులు చేయబడ్డాయి. యూరోపియన్ యూనియన్ 'ఇంటర్నెట్‌లో చట్టవిరుద్ధమైన మరియు హానికరమైన కంటెంట్' అనే పేపర్‌ను సమర్పించింది. ఇది జాతీయ భద్రతకు ముప్పు కలిగించే కంటెంట్ జాబితాను జాబితా చేస్తుంది. అదనంగా, మైనర్లను ప్రభావితం చేసే కంటెంట్ కూడా జాబితా చేశారు. అటువంటి కంటెంట్‌ను దర్యాప్తు చేయాలని సిఫార్సు చేశారు.

సౌదీ అరబ్:ఆన్‌లైన్ కంటెంట్‌పై సౌదీ అరేబియాకు ఎక్కువ నియంత్రణ ఉంది. 1 జనవరి 2019 న, నెట్‌ఫ్లిక్స్ కామెడీ షో పేట్రియాట్ యాక్ట్ యొక్క ఎపిసోడ్‌ను ప్రసారం చేయవలసి వచ్చింది. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ దీనిపై విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ ప్రదర్శన వారి సైబర్ వ్యతిరేక చట్టాన్ని ఉల్లంఘించినట్లు సౌదీ అరేబియా అధికారులు తెలిపారు. అన్ని డిజిటల్ కంటెంట్ ఈ నియమం ప్రకారం నియంత్రించబడుతుంది.

మంత్రి పొంగులేటి హోలీ శుభాకాంక్షలు

టీ మీడియా, మార్చి 24, ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు

- వేంనూర్ పంపు హౌస్ నుండి సాగు నీరు విడుదల చేసిన అధికారులు

టీ మీడియా, మార్చి 24, ఎండపల్లి : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శనివారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి నీటి సమస్య వివరించగ తక్షణమే స్పందించిన సీఎం,వెంటనే సాగు నీటిని విడుదల చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారిచేయగా అధికారులు వేంనూరు పంప్ హౌస్ నుండి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా ఐదు గ్రామ ల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు. మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలంద ర్ రెడ్డి ఐదు గ్రామాల రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి గౌడు ముత్తునూరు ఎంపిటిసి మంజుల పూదిరి రమేష్ బాలసాని మల్లేశం గౌడ్ లింగారెడ్డి సురేష్ అనిల్ గంధ్ర శ్రీకాంత్ రావు సందీప్ రెడ్డి గోల తిరుపతి గుమ్ముల వెంకటేష్ గాజుల విజయ్ సోమిశెట్టి రమేష్ గెల్లు శ్రీనివాస్ మన్నె జితేందర్ వెంకటస్వామి దావుల శశి శ్రీనివాస్ గంగాధర్ సురేష్ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

హోలి శుభాకాంక్షలు - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టీ మీడియా, మార్చి 24, మధిర :

రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హోలి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హోలి పండుగను రాష్ట్ర ప్రజలు సోమవారం కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. హోలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని, సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హోళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలుతో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎవరు

- బీఆర్ఎస్ కీలక నేత వస్తే అతనికి ఖరారు ప్రచారం
- తనకే టికెట్ నన్న ధీమాతో జలగం వెంకటరావు
- రేసులో గల్లా , డాక్టర్ గోంగూర, వినోద్ రావు
- రోజుకో పేరు తెరమీదకు

టీ మీడియా, మార్చి 24, ఖమ్మం:

భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ఎవరు..? రాష్ట్రంలో అన్ని సీట్లకు అభ్యర్థులను ప్రకటించినా.. ఖమ్మం, వరంగల్ సీట్లకు పెండింగ్‌లో బీజేపీ అధిష్టానం పెట్టింది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు టికెట్ ఖరారు అయ్యిందని ప్రచారం జరిగింది. టికెట్ హామీతోనే బీజేపీలో చేరారని అంటున్నారు. కానీ చివరి క్షణంలో పెండింగ్‌లో పెట్టింది. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కీలక నేత వస్తే అతనికి ఖరారు అవుతుందని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఖమ్మం బీజేపీలో రోజుకో పేరు తెరమీదకు వస్తోంది. అసలు టికెట్ ఎవరికి వస్తుంది..? ఎవరు పోటీ చేస్తారో అనే కన్ఫ్యూజన్‌లో ఉంది పార్టీ కేడర్.తెలంగాణలో అన్ని లోక్‌సభ నియోజకవర్గాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. అయితే ఖమ్మం ,వరంగల్ రెండు స్థానాలకు అభ్యర్థులు ఎవరనేది ప్రకటించలేదు. ఖమ్మం అభ్యర్థిపై రోజుకో పేరు తెరమీదకు వస్తోంది. దీనితో కేడర్‌లో గందరగోళం నెలకొంది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు టికెట్ ఖరారు అయ్యిందని ప్రచారం జరిగింది. అయితే ఆఖరి క్షణంలో జాబితాలో ఆయన పేరు ప్రకటించకపోవడంతో షాక్ గురయ్యారు. ఇలోపు మరో బీఆర్ఎస్‌కు చెందిన కీలక నేత ఒకరు కషాయ కండువా కప్పుకోవడానికి సిద్ధమయ్యారని, ఖమ్మం నుంచి పోటీ చేస్తారని, అందుకే పెండింగ్ లో పెట్టారని ప్రచారం జరుగుతోంది. ఆ నేత కోసం సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. దీనితో టికెట్ ఇస్తామని హామీతో బీజేపీలో చేరిన జలగం వెంకటరావుకు నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే పార్టీ నేతలను కలిసి టికెట్‌పై స్పష్టత ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది.

జిల్లా బీజేపీ నేతలు గల్లా సత్యనారాయణ, దేవకి వాసుదేవ రావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, వినోద్ రావులు ఖమ్మం నుంచి టికెట్ రేసులో ఉన్నారు. ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మాలో ఎవరికీ టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని చెప్పినట్లు తెలిసింది. అనూహ్యంగా జలగం వెంకటరావు బీజేపీలో చేరి టికెట్ రేసులోకి రావడంతో దాదాపుగా ఆయనకే వస్తుందని అంతా భావించారు. జలగం వెంకటరావు టికెట్ తనకే నన్న ధీమాతో ఉన్నారు. తన అనుచరులతో కలిసి సమావేశాలు సైతం నిర్వహిస్తున్నారు. ఎన్నికల కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఇంతలో మరో పేరు తెరపైకి వచ్చింది.

రైతులను ఆదుకోవాలన్న సోయి కూడా కాంగ్రెస్‌కు లేదు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

టీ మీడియా, మార్చి 24, హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. నీళ్లు లేక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వెల్లడించారు. రైతులను ఆదుకోవాలన్న సోయి కూడా కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు. కాంగ్రెస్ మంత్రులు పాలన గాలికొదిలేశారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. గతంలో కేఆర్ఎంబీ అడ్డు చెప్పినా తాము పొలాలకు నీళ్లు ఇచ్చామని చెప్పారు. నాగార్జున సాగర్ కట్ట మీదకు వెళ్లడానికి మంత్రులకు లాగలు తడుస్తున్నాయన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సోయి లేకుండా ఉన్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఇక్కడ వసూళ్లు చేసి ఢిల్లీకి ముడుపులు కట్టే పనిలో బిజీగా ఉన్నదని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ అవగాహణతోనే అభ్యర్థులను పెడుతున్నారని ఆరోపించారు. ప్రజల్లో బలం లేని రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. గతంలో ఎమ్మెల్సీ కవిత విచారణ చేసి, ఏమీ తేలలేదని స్పష్టతనిచ్చారని వెల్లడించారు. ఇప్పుడు ఎన్నికల వస్తున్నాయని అరెస్టు చేశారని విమర్శించారు.

హోలీ పండుగను సాంప్రదాయాలతో నిర్వహించుకోవాలి

- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదు. లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి. సోమవారం హోలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసు వ్యవస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ శ్రక్షిత కె మూర్తి. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు.

100 రోజుల కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతుల ఆత్మహత్య

- ఎమ్మెల్యే హరీశ్ రావు

టీ మీడియా, మార్చి 24, జనగామ:

కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంతో వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులను ఆదుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమయిందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలో పర్యటించారు. సాగునీళ్లు లేక ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను హరీశ్‌రావుకు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ద్వారా పంపింగ్ చేసి నీళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. ఎన్నికల హామీల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. అప్పుడు అరచేతిలో స్వర్గం చూపెట్టి ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ఒక్క రూపాయి రుణమాఫీ చేసింది లేదు. రైతు బంధు రూ.15 వేలు ఇస్తామన్నారు.. కానీ రూ.10 వేలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. రైతులు కొత్తగా బోర్లు వేసి అప్పుల పాలవుతున్నారు. రైతు బంధు కౌలు రైతులకు కూడా ఇస్తామని వాళ్లను కూడా మోసం చేసింది. రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేసీఆర్ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారు.. రెండు పంటలు పండాయి. ఇప్పుడు కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదని రైతులు అంటున్నారు. కాంగ్రెస్ అడుగడుగునా రైతులను మోసం చేసింది.

శ్రీ శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

శ్రీరంగపురం శ్రీ శ్రీ రంగ నాయక స్వామి బ్రహ్మోత్సావాలో పాల్గొని రావుల చంద్రశేఖరరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయదర్మకర్త వనపర్తి సంస్థానదీశులు కృష్ణదేవరాయల ని సత్కరించారు. తేరు లాగి భక్తులను ఉత్సాహపరిచారు. జాతర సందర్భంగా ఆలయ పూజారులను శ్రీవారి సేవకులు సితార. వేంకటేశ్ కళాకారులను శాలువాలతో సన్మానించారు. జాతరలో భక్తులతో కలిసిపోయి మిఠాయిలు పంచి సరదాగా గడిపారు. జాతరలో రావులతో సెల్ఫీలు దిగడానికి భక్తులు పోటీ పడ్డారు.ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రములో అత్యంత మహిమాన్విత,పర్యాటక ప్రదేశం శ్రీరంగపురం అని బి.ఆర్. యస్ ప్రభుత్వంలో కె.సి.ఆర్,నిరంజన్ రెడ్డి కృషివల్ల రంగనాయక సముద్రం రిజర్వాయర్ గా రూపుదిద్దుకొని ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందని అన్నారు.ప్రభుత్వం ఈ దేవాలయంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.రావుల వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,రాష్ట్ర బి.ఆర్. యస్ నాయకులు కోళ్ల.వెంకటేష్,రాష్ట్ర బి.ఆర్. యస్ నాయకులు రాజశేఖర్, ఎం.డి. గౌస్,మాధవ్ రెడ్డి, అమరేందర్, కొత్తకోట. బాలయ్య ,నాతమయ్య, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

గోనూరు రమేష్ గారికి శుభాకాంక్షలు :

ఇటివల నూతన గృహప్రవేశం చేసిన వ్యాపారవేత్త గోనూర్.రమేష్ గారిని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ గోనూర్. యాదగిరి రావులను సన్మానించారు. రావుల వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కోళ్ల.వెంకటేష్, ఎం.డి.గౌస్,వహీద్, ముద్దుసర్,బాలయ్య,మురళి ఉన్నారు.

కాంగ్రెస్ లో చేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ



టీ మీడియా, మార్చి 24,హైదరాబాద్ : లోని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు %ఉ% మాజీ ఎంపీ డా.మల్లురవి గారి నివాసంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్లురవి గారి నివాసంలో సతీష్ మాదిగతో సుదీర్ఘంగా చర్చలు జరిపి తనకు ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. మల్లురవి గారు అడిగిన వెంటనే సతీష్ మాదిగ సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఒప్పుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని ముఖ్య నాయకుల అందరితో మాట్లాడి డా. మల్లురవి గారు సతీష్ మాదిగను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా పేద బడుగు బలహీన వర్గాలను, మాదిగలను సంఘటితం చేసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ తో పాటు రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించడానికి కృషి చేస్తానని సతీష్ మాదిగ అన్నారు. ఈ రోజు సాయంత్రం 5:30 గంటలకు మల్లురవి గారు , సతీష్ మాదిగ లు ముఖ్యమంత్రి గారిని కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దార భాస్కర్, టిపిసిసి కోఆర్డినేటర్ వర్మ, దానం బాలరాజు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, రాజు గాని సహదేవ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

భద్రతపై కార్మికులకు అవగాహన

టీ మీడియా, మార్చి 24, గోదావరిఖని:

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు భద్రత తప్పనిసరిగా పాటించాలని ఆదివారం భద్రతాధికారి సతీష్ అన్నారు. శ్రీరాంపూర్ లోని ఇందారం ఐకె ఓసిపి లో భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రతకు తీసుకోవాల్సిన విధి విధానాలను వివరించారు. సింగరేణి సంస్థ గతంలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేస్తూ ప్రతి కార్మికుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై వివరించారు. బొగ్గు బావి పని ప్రదేశంలో సంభవించే ప్రమాదాలపై అవగాహన కలిగించారు. సీనియర్ కార్మికులు తమ అనుభవంతో ప్రమాదాలను అంచనా వేయగలుగుతారని, జూనియర్లు సీనియర్ల మార్గదర్శకంలో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఐకే ఓసిపీ గ్రూప్ మేనేజర్ సీహెచ్. వెంకటేశ్వర్ ను భద్రత కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఈ భద్రత సమావేశంలో అధికారులు ఓసి మేనేజర్ రవికుమార్, సేఫ్టీ ఆఫీసర్ సతీష్, అడిషనల్ మేనేజర్ ఎల్. మహేష్, ఫిట్ ఇంజనీర్ ఆర్. భీమన్న, ఇంజనీర్ డి. వెంకటేశ్వర్లు, సర్వే ఆఫీసర్ ఈ. రవీందర్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, ఎం.రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, దేవేందర్, ఈశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరికలపై రగడ

- తమపై కేసులు పెట్టించిన వారిని ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించిన గ్రామస్తులు
- నివ్వెర పోయి వెనుదిరిగిన చిన్నారెడ్డి

టీ మీడియా, మార్చి24, వనపర్తి బ్యూరో :

ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు అందరి సహకారం అవసరమని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశించడంతో సందట్లో సడేమియాలకు ఇదే అదను అయ్యింది. పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యురాలు రామచంద్రమ్మ గోవిందుతో పాటు 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆదివారం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి సమాచారం ఇచ్చారు.ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన కొండారెడ్డి నేతృత్వంలో గత శాసన సభ ఎన్నికలకు వ్యతిరేకంగా పనిచేసిన వర్గం వారు ఒక్కటై చిన్నారెడ్డిని గ్రామానికి పిలిపించి చేరికల కార్యక్రమాన్ని ప్రారంభించారు.విషయం తెలుసుకున్న అసలు కాంగ్రెస్ నాయకులు కొండారెడ్డి ఇంటికి వెళ్లి పార్టీ ద్రోహులను కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారని చిన్నారెడ్డిని ప్రశ్నించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమపై అక్రమ కేసులు పెట్టించి చిత్రహింసలకు గురి చేసిన వారిని చేర్చుకునే ప్రసక్తే లేదని వాగ్వాదానికి దిగారు.దీంతో చిన్నారెడ్డితో పాటు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మరియు వెంట వచ్చిన కాంగ్రెస్ నాయకులు చేసేది ఏమీ లేక వెనుదిరిగి వెళ్ళిపోయారు.

ఘనంగా కళ్యాణ్ రావు జన్మదిన వేడుకలు

పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

టీ మీడియా, మార్చి 24, చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి చౌరస్తా లో కే.యం.ఆర్.ట్రస్టు చైర్మన్ కొత్త కళ్యాణ్ రావు, జన్మ దిన వేడుకలను ఘనం గా నిర్వహించారు.ఈ వేడుకలో కళ్యాణ్ రావు,కుమారుడు అన్ను రావు,పాల్గొని కేక్ కటింగ్ చేసి, చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అన్ను రావు,తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఎన్నో నీరు పేద కుటుంబాల ను అదుకున్న వ్యక్తి కళ్యాణ్ రావు,అని మండలం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ రామ్ రెడ్డి,ఆకుల వెంకటేష్,లక్ష్మి నారాయణ,శివ మల్లయ్య, సుధాకర్ నాయుడు,మోహన్ యాదవ్,గంగాధర్ యాదవ్, జగదీష్, తదితరులు, పాల్గొన్నారు.

మారుతున్న రాజకీయ పరిణామాలు

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

మక్తల్ నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో కొత్త వారి చేరికలు పెరుగుతున్న వేళ గత పదేళ్లుగా పార్టీ కృషి కై నిరంతరం శ్రమించి పార్టి అభ్యున్నతకై కృషి చేసిన పాత వారి పరిస్థితి ఎంటో అర్థం కాని అయోమయం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు. పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేసిన వారు సముద్రం లాంటి ఈ కాంగ్రెస్ పార్టీలో ఎందరు అలల తాకిడికి తేలుతారో ఎందరు కొట్టుకుపోతారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది .. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో సీతమ్మ వర్గం తమదైన కృషిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కై తోడ్పడ్డారు గతంలో స్వర్ణమ్మ శాసన సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నిక కావడం జరిగింది అయితే కొత్తగా కాంగ్రెస్ పార్టీ వీడి టిఆర్ఎస్ లో పలు ఉన్నత పదవులు చేసిన స్వర్ణమ్మ టిఆర్ఎస్ వీడి మళ్లి కాంగ్రెస్లో చేరడం తో స్వర్ణమ్మకు ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తారో తెలియడం లేదు అంతేగాక పార్టీ కార్యకర్తల్లో జరిగే ఎలాంటి సమన్వయ ధోరణి లేకపోవడంతో సీతమ్మ వర్గం కార్యకర్తలు కొంతమేర అసంతృప్తి గా ఉన్నట్టు తెలుస్తుంది ఎన్నిక సమయంలో పార్టీ కోసం పని చేసి పార్టీ గెలుపుకై కృషి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి అని సీతమ్మ వర్గం కార్యకర్తలు కోరుకుంటున్నారు ఎవరికి ఏ విధమైన బాధ్యతలు ఇస్తారో ఎవరిని బుజ్జగిస్తారు. పార్టీ పెద్దలు ఏ నిర్ణయం తీసుకుంటారో అని ఇరు వర్గాల కార్యకర్తలు అంతర్మథనం చెందుతున్నట్లు తెలుస్తుంది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇరు వర్గ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తారో లేక ఎవరికి నచ్చినట్టు వారు వ్యవహరిస్తా రో వేచి చూడాల్సి ఉంది.

ఇంట్లోకి చొరబడి అడ్డంగా బుక్కైన కళాశాల కరస్పాండెంట్

టీ మీడియా, మార్చి 24, రాజంపేట :

ఆయన సమాజంలో ఓ పెద్దమనిషి. ప్రముఖ విద్యా సంస్థకు అధిపతి. పది మందికి విద్యాబుద్ధులు చెప్పే ఉన్నతమైన వ్యక్తి. చింత చచ్చినా పులుపు చావలేదన్నట్టు వయసు ఆరు పదులు దాటిన ఈయనలో యావ మాత్రం తగ్గలేదు. ఓ ఒంటరి మహిళను లైంగికంగా వేధించడం, నగ్నంగా వీడియో కాల్ చేయడం, అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టడం, కోరిక తీర్చమని బ్రతిమాలడం ఈయనకు అలవాటై పోయింది. ఎవరూ లేని సమయంలో ఆ మహిళ ఇంటిలోకి చొరబడి అడ్డంగా బుక్కైన ఓ పెద్దమనిషి రాసలీలలు ఇవి.బాధితురాలి కథనం మేరకు కడప జిల్లా రాజంపేట పట్టణంలో మోదుగుల కళావతమ్మ ఇంజనీరింగ్ కళాశాల (శ్రీ అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) వ్యవస్థాపకుడు పెంచలయ్య. దాదాపు 64 సంవత్సరాలు ఉంటుంది. ఈయన గత కొద్ది రోజులుగా రాజంపేట పట్టణం ఉస్మాన్ నగర్ లోనే షర్మిల అనే మహిళను వేధిస్తున్నట్లు ఆరోపించింది. తన కోరిక తీర్చాలంటూ తరచూ ఆమెను వేధిస్తున్నట్లు తెలిపింది. ఆమెకు ఫోన్‌లో అసభ్యకరమైన మెసేజ్‌లు పెట్టడం, నగ్నంగా వీడియో కాల్ చేయడం, తన మాట వినాల్సిందిగా వేదింపులకు పాల్పడ్డాడు.అయితే గత రెండు రోజుల క్రితం ఎవరూ లేని సమయంలో పెంచలయ్య షర్మిల ఇంట్లోకి ప్రవేశించాడు. దీంతో ఖంగుతున్న షర్మిల పెంచలయ్యను ఇంట్లో బంధించి డయల్ 100కు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేసింది. రాజంపేట పట్టణ పోలీసులు షర్మిల ఇంటిలో ఉన్న పెంచయ్యను అదుపులోకి తీసుకుని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తన ఇంటికి వచ్చిన బలవంతంగా అఘాయిత్యానికి యత్నించినట్లు షర్మిల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెంచలయ్య ఆగడాలు మితిమీరిపోతున్నాయంటూ ఆమె పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి నగ్న వీడియో కాల్స్ చేసిన దృశ్యాలు, అసభ్యకర మెసేజ్‌లను ఆమె విడుదల చేసింది. తనకు న్యాయం చేయాలని ఆమె మీడియా ముందు ప్రాధేయపడింది. భర్త కిడ్నీ జబ్బుతో చనిపోయినా, పిల్లలను చదివించుకుంటూ ఒంటరిగా సమాజంలో బతుకుతున్న నాపై పెంచలయ్య అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆమె ఆరోపించింది. దీనిపై విచారించి పెంచలయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు : పోలీస్ కమిషనర్

టీ మీడియా, మార్చి 24,ఖమ్మం :

హోలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. హోలి రోజున రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, బైక్‌లపై తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. వాహనాలపై గుంపులు.. గుంపులుగా ప్రయాణించవద్దని ఒకవేళ అలా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా హోలీ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..అదేవిధంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్లపై పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, ప్రయాణీకులపైనా.. వాహనాలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లరాదనీ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం 24 ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం 26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు.

మద్యం దుకాణాలు, బార్లు బంద్

హోలీ పండగ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్‌లు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు మూసివేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నెల 25వ తేదీన హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం25ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం 26 ఉదయం 6:00 గంటల వరకు వైన్స్ షాపులు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు, కల్లు దుకాణాలను 24 గంటల పాటు మూసివేయలని సూచించారు.

ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్ కౌంటర్.. మావోయిస్టు మృతి

బిజాపూర్ :ఛత్తీస్‌గఢ్‌లోని టీ మీడియా, మార్చి 24,బిజాపూర్:

జిల్లాలో జరిగిన ఎన్ కౌంటరులో సలుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎన్ కౌంటర్ జరిగి 24 గంటలు గడవకుముందే మరో ఎన్ కౌంటర్ జరిగింది. ఆదివారం సుక్మా జిల్లా కొండపల్లిలో ఎోలీస్ బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఎదురు కాల్పుల్లో కొందరు జవాన్లు గాయపడ్డట్లు సమాచారం. చనిపోయిన మావోయిస్టు గంగలూరు ఏరియా కమిటీ సభ్యుడిగా భద్రతా దళాలు గుర్తించాయి.

హెడ్ మాస్టర్ నాన్నకు, ఎన్.ఆర్.ఐ. కుమారుని వెరైటీ "బర్త్ డే గ్రీటింగ్స్"

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

ప్రియమైన నాన్నకి మీకు 61వ పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు వయస్సులో పెద్దవారు అవుతున్నా ,మనసు ఇంకా యంగ్ గానే ఉంది. మీ పుట్టినరోజుకు ఏదైనా మంచి గిఫ్ట్ ఇద్దాము అని కొద్దిరోజులుగా ఆలోచిస్తూ ఉన్నాను. మొదట్లో ఒక "కేక్ లేదా స్వీట్" పంపాలని అనుకున్నా, కానీ మీ "హృదయ మాధర్యం" తో పోలిస్తే అవి పాలిపోయాయి.
అప్పుడు ఏదైనా "వాచ్" ఇద్దామని అనుకున్నా,
కానీ మీరు చాలామంది జీవితాల్లో "సమయాన్ని సానుకూలంగా" ఎలా మార్చారో. దానితో పోలిస్తే ఈ గిఫ్ట్ చాలా లేత గా అనిపించింది.
ఒక జత "బూట్లు" గిఫ్టుగా ఇద్దామని అనుకున్నా,
కానీ మీ "అడుగుజాడల" ను ఎంతమంది అనుసరిస్తున్నారనే ...
దానితో పోలిస్తే , అది కూడా పాలిపోయింది.
కొన్ని "కొవ్వొత్తులు" గిఫ్టుగా పంపిద్దామని అనుకున్నా ,కానీ మీరు ఎంతమంది "జీవితాలలో వెలుగు" నింపారు– అనే దానితో పోలిస్తే అది పాలిపోయింది.
మీకు సరైన గిఫ్ట్ ఏదైనా అమూల్యమైనది ఉండాలి.
ఏమి ఇవ్వాలో తోచట్లేదు.కానీ "ఒకే ఒక వాక్యంలో "
నా భావాలను చెప్పాలని అనుకుంటున్నా.
అది ఏమిటంటే –
"మీరు నా హీరో మీ అతి పెద్ద ఫ్యాన్ నేనే నాన్న"
మీ పుత్రునిగా జన్మించినందుకు చాలా ధన్యుడిగా భావిస్తాను.
మీరు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని. ప్రార్థిస్తూ ఉంటాను.
మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు.
తోత్తులుజి
(నిక్ నేమ్)
తండ్రి – అతీఖ్, హెడ్ మాస్టర్.
కొడుకు – తోఫీఖ్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్.

కష్టపడి పనిచేసే వారిని ప్రోత్సహించాలనే ఆలోచన సమాజంలో పెరగాలి

- దయానంద్ ముదిరాజ్

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ న్యూ బస్టాండ్ ఏరియాలో అనేక వృత్తులలో ఉన్న వారి జీవిత విధానం ఏంటి? ఇబ్బందులు ఏంటి ? తెలుసుకోవాలనే ఉద్దేశంతో వనపర్తి పట్టణ న్యూ బస్టాండ్ ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి పని చేసే వారిని మనం ప్రోత్సహించాలి అనే ఆలోచన సమాజంలో పెరగాలి అలా ఆలోచించినప్పుడే రాష్ట్ర ఆర్థిక ఆదాయం కూడా పెరుగుతుంది. చిరు వ్యాపారులు కష్టపడి పండ్లు గాని కూరగాయలు గాని ఒక వ్యాపారం అవుతుందా లేదా అని తెలియని పరిస్థితిలో పనిచేస్తుంటారు. వారిని ప్రోత్సహిస్తే ఒక్క స్టోర్ నుంచి వందల స్టోర్లు పెట్టినా వ్యాపారులను కూడా మనం చూస్తున్నాము. వీరితోపాటు నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి ప్రభుత్వ సబ్సిడీలు మరియు లోన్స్ కులవృత్తులకు అందించినట్లయితే బాగుంటుందని తెలియజేశారు. ఉదాహరణకు ప్లాస్టిక్ వాడకం వల్ల కుమ్మరి వ్యాపారులు చాలా నష్టపోతున్నారు మరియు వర్షాలు రాకపోవడం తోటి పశువులకు ఆహారం లభించక మూగ జీవాలు దొరకగా కటిక వాళ్ళు కూడా వ్యాపారం సరిగా జరగలేదని చాలామంది వ్యాపారాలు జరగక కుల వృత్తులకు దూరమవుతున్నారని తెలిపారు.

పత్తి మిల్లులో అగ్నిప్రమాదం.. 8కోట్ల నష్టం

టీ మీడియా, మార్చి 24,మక్తల్:

షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ కాటన్ జిన్నింగ్ మిల్లు లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని దాదాపు 8 కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించిన సంఘటన ఇవాళ తెల్లవారుజామున నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో చోటుచేసుకుంది. మాగనూరు మండలంలోని దాసరి దొడ్డి రోడ్డం వద్ద వడ్వాట్ రోడ్ లోని బసవేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్లులో ఈ ప్రమాదం జరిగింది. పెట్రోలింగ్ వెళ్ళిన పోలీస్ సిబ్బంది కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదాన్ని గుర్తించి ఫైర్ స్టేషన్?కు సమాచారం అందించారు. మక్తల్ తోపాటు నారాయణ పేట నుండి ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే లోపే మిల్లులో నిల్వ ఉంచిన పత్తి, పత్తి గింజలతో పాటు మిషనరీ పూర్తిగా కాలిపోయింది. మిల్లు యజమానులకు ఫోన్ చేసినప్పటికీ వారి నుండి ఆలస్యంగా సమాధానం రావడంతో అప్పటికే జరగాల్సిన నష్టమంత జరిగిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 8 కోట్ల నష్టం వాటిలినట్లు మిల్లు యజమాని దండే తమ్మన్న తెలిపారు. మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఎస్సై వై .భాగ్యలక్ష్మి రెడ్డి, మాగనూరు మక్తల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇవాళ ఉదయం బసవేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి ప్రమాద సంఘటనను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి అండగా ఉంటామని అధైర్య పడ్డవద్దని భరోసా ఇచ్చారు.

జాతరలో సందడి చేసిన రావుల

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

రావుల ఆత్మీయ పలకరింపుతో పులకరించిన భక్తులు, ఉత్సవాల నిర్వాహకులు శ్రీరంగపురం శ్రీ శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న రావుల చంద్రశేఖరరెడ్డి చేసిన సందడి చూసి ప్రజలు రావుల చంద్రశేఖరరెడ్డితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకొని మురిసిపోయారు. జాతరలో భక్తులకు సేవలు అందిస్తున్న ప్రతిఒక్కరినీ పలకరించి ఉత్సాహపరిచారు. ప్రతి ఉత్సవానికి వాయిద్యాలు వాయిస్తూ సేవ చేస్తున్న నాయిబ్రహ్మనులను ప్రత్యేకంగా పిలిచి మాట్లాడి వారిని సన్మానించి వారికి బహుమతులు అందజేయడం తో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. జాతరలో కాళాకారులను గుర్తుపెట్టుకొని వారిని సన్మానించి మీకు త్వరలో ప్రోగ్రాం పెట్టించి కళలను, కళాకారులను ప్రోత్సహిస్తామని బరోసా కల్పించి వారిని సన్మానించడంతో మీలాంటి నాయకులు అరదుగా వుంటారని రావుల చంద్రశేఖరరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. జాతరలో చిన్న పిల్లలకుకలిసి మిఠాయిలు పంచి సరదాగా కాసేపు గడిపారు ఇది చూసిన తల్లితండ్రులు మురిసిపోయారు. దేవుని ప్రతినిధులు పూజారులను సన్మానించి వారికి పాదనమస్కారం చేయడంతో నిండు మనసుతో ఆశీషులు అందజేశారు. రావుల చంద్రశేఖరరెడ్డి కలుపుగోలు తనం నేటి నాయకులకు అబ్బెనా అని ప్రజలు చర్చించుకున్నారు.

అమ్మవారి దయతో ప్రజలంతా బాగుండాలి

- నీలం మధు ముదిరాజ్

టీ మీడియా, మార్చి 24, జిన్నారం :

జిన్నారం మండలం గడ్డ పోతారం గ్రామంలో కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో సంస్కృతి, సంప్రదాయలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలు, జాతరాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయి,మాజీ సర్పంచ్ అశోక్,మాజీ చైర్మన్ మాణిక్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కుమార్, వార్డు సభ్యులు కార్తీక్,నర్సింగ్ రావు,వీరేశం గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ సుభాష్, దేవాలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్,చక్రపాణి, శ్రీనివాస్ నర్సింగరావు, మాణిక్యం, దేవయ్య,పి చంద్రయ్య,కే కృష్ణమోహన్,అర్జున్, సత్యనారాయణ,ఏ శ్రీనివాస్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై పని భారం తగ్గించాలి-ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిమాండ్

టీ మీడియా, మార్చి 24, ఖమ్మం బ్యూరో :స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు ఆఫీస్ ఖమ్మం నందు ఆదివారం న ఖమ్మం రీజియన్ అధ్యక్షులు కామ్రేడు బి.రాంబాబు అధ్యక్షతన జరిగినది.సమావేశానికి ముఖ్యఅతిథిగా జి. లింగమూర్తిగారు ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ , సి ఐ టీ యు రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు .గత నెలలో ఖమ్మం రీజియన్ లో ఏడు డిపోలలో కార్మికులను కలుసుకుందాం ,సమస్యలు తెలుసుకుందాం,రాష్ట్ర నాయకుల పర్యటనలో భాగంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు నాయకులకు తెలియజేసినారు. సమస్యలపై స్థానిక డిపో కమిటీలు డిపో మేనేజర్లకు వినతి పత్రాలు ఇచ్చినారు. కొన్ని డిపోల్లో వినతి పత్రాలు ఇవ్వాల్సి ఉంది వాటిని వెంటనే పరిష్కారం చేయాలని కోరినారు. వాటితో పాటు డిపోలలో గ్యారేజీ, ఆఫీసులతో పాటు అన్ని ఖాళీలు భర్తీ చేయాలి, కొత్త టిమ్ మిషన్స్ తెప్పించాలి, సింగిల్ క్రూ, స్ప్రిట్ డ్యూటీలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం హెడ్ క్వార్టర్ లో ఉన్న కొత్త బస్టాండ్ లో కార్మికులకు రెస్ట్ రూములు, భోజన శాల, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఇల్లందు డిపోలో ఆయిల్ బంక్ ఏర్పాటు చేయాలనీ, ఉద్యోగస్తులకు రెస్ట్ రూములు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరినారు.
బ్రీతింగ్ అనలైజర్ టెస్ట్ ఎం వి యాక్ట్ ప్రామాణికను పరిగణలోకి తీసుకొని డ్రైవర్ల ఉద్యోగాలను కాపాడాలని డిమాండ్ చేశారు. బి ఏ ఏ మిషన్లపై కార్మికుల్లో ఉన్న అపోహలు తొలగించాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఆర్టీసీ ఉద్యోగులకు 21% తక్కువ ఇచ్చి హెచ్ ఆర్ ఏ తగ్గించుటవలన జీతాలు పెరుగుదల ఆశాజనకంగా లేదన్నారు అయ్యర్ పెన్షన్ ఆప్షన్ ఇచ్చిన వారికి డిమాండ్ నోటీసులు ఇస్తున్నారు కాబట్టి ఉద్యోగస్తులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో చెక్ చేసుకోవాలని తెలియజేసినారు
ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ కార్యదర్శి నివేదికతో పాటు రాష్ట్ర కమిటీ కర్తవ్యాలు వివరించారు. డిపో అధ్యక్ష ,కార్యదర్శులు నివేదిక, కర్తవ్యాలపై చర్చల్లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు, రీజియన్ కోశాధికారి పర్వీన్, కృష్ణారెడ్డి, కె .వెంకన్న , కె.వి. రామారావు, జె .ఉపేంద్రచారి , . నసీరుద్దీన్ , జి రోశయ్య, పగిళ్లపల్లి నరసింహారావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే హోలీ నాటికి అర్హులంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లలో ఉంటారు

- ఆరు గ్యారంటీలతో అందరికీ లబ్ధి జరుగుతోంది..
- కాంగ్రెస్ -జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి

టీ మీడియా, మార్చి 24,కూసుమంచి:

అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చబోతోందని.. వచ్చే హోలీ నాటికి పేదలంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లల్లో ఉంటారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం అయన కూసుమంచి లోని మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో గిరిజన మహిళలు, నాయకులతో కలిసి ముందస్తుగా రంగుల పండుగ సంబరాలు జరుపుకున్నారు.

సతీమణి శ్రీలక్ష్మితో కలిసి బంజారాలతో ముచ్చట..

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి వివిధ తండాల నుంచి వచ్చిన బంజారా మహిళలతో ముచ్చటించారు. సంప్రదాయబద్ధంగా జరుపుకునే హోలీ వేడుకల విశేషాలు వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ఆ తర్వాత అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీల అమలు ఆరంభమైందని, అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రాధాన్యం ప్రకారం అందరికీ న్యాయం జరిగేలా మన పొంగులేటి శీనన్న కృషి చేస్తున్నారని అన్నారు. ఈ హోలీ పండుగను అంతా సంతోషంగా, సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అసెంబ్లీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు

టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :

భారతీయ జనతా పార్టీ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం మార్చి 26 మంగళవారం ఉదయం 10 గంటలకు లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ పార్లమెంటు సభ్యులు పి రాములు బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి పాల్గొననున్నారని పెద్దిరాజు తెలిపారు.మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయానికై నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు అందరూ గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి లక్ష్యంగా పెట్టుకున్న 400 ఎంపీ స్థానాలలో నాగర్ కర్నూల్ కూడా ఉండేలా మరియు మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని గెలిపించేలా రాబోవు 50 రోజులలో పార్టీ కార్యక్రమాల రూపకల్పన మరియు లక్ష సాధనకై ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఈ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గంలోని 296 బూత్ లలో ప్రతి బూత్ నుండి పదిమంది కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

బొంతపల్లి మల్లన్న జాతరకు హాజరైన నీలం మధు యువసేన

టి మీడియా, మార్చి 24, గుమ్మడిదల :



గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో బొంతపల్లి ఎల్లయ్య గుమ్మడిదల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించే మల్లన్న జాతరకు ముఖ్యఅతిథిగా నీలం మధు యువసేన నాయకులు బొంతపల్లి మాజీ వార్డ్ నెంబర్ సుంకర శంకర్ వావిలాల సింగల్ విండో మాజీ చైర్మన్ మద్దూరు పటేల్ మాణిక్యరావు ముదిరాజ్ విచ్చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజు ప్రతి ఒక్కరూ అందరూ బాగుండాలని మల్లన్న స్వామిని కోరడం జరిగిందని తేలియా వేశారు. మల్లన్న జాతరకు నీలం మధు యువసేన నాయకులు 20,000 రూపాయల ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎం ఆర్ యువసేన నాయకులు అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు తుడుం శ్రీనివాస్ ఫిషరీస్ సొసైటీ నియోజవర్గ నాయకులు వీరన్న గూడెం తుజాల్పూర్ వీరేష్ దోమడుగు వీరేష్ ఓట్ల పూజారి రాజు చిన్న శ్రీనివాస్ బుషిగారి బిక్షపతి జింకల అనిల్ కుమార్ అండర్ రాజు సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

"హోలీని" పర్యావరణహితంగా జరుపుకోండి

- హోలీ శుభాకాంక్షలు సీఐండ్ఎండి బలరాం

టీ మీడియా, మార్చి 24, గోదావరిఖని: హోలీ పండుగను కార్మిక కుటుంబాలు పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరుతూ కార్మికులకు ఆదివారం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు కుటుంబ సభ్యులు ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. ఈ పండగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనతోపాటు పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సహాలతో జరుపుకోవాలని సూచించారు.

హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్ పి

టీ మీడియా, మార్చి 24,భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త రంగులతో అనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు ఈ హోలీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.

దేవదాయ శాఖ ఈ ఓ సస్పెండ్

టీ మీడియా, మార్చి 24,కొండగట్టు: జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న ఆలయ ఈవో వెంకటేశ్ సస్పెండ్ అయ్యారు. ఆలయ సిబ్బందిపై వచ్చిన రూ.52 లక్షల అవినీతి ఆరోపణలపై నిర్లక్ష్యం వహించినందుకు ఆయన సస్పెండ్ చేస్తూ దేవాదాయ కమిషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా కొండగట్టులో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడం, రూ.52 లక్షల నిధుల దుర్వినియోగం జరగడంపై రెండు రోజుల క్రితం అడిషనల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి విచారణ జరిపి ఇచ్చిన నివేదిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌కు కొండగట్టు ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో..

మాజీ ఫాక్స్ చైర్మెన్ కాంగ్రెస్ లొ చేరిక

టీ మీడియా, మార్చి 24, వెల్గటూర్ : వెల్గటూర్ మండల కేంద్రంలో ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ పోనుగోటి రామ్మోహన్ రావు కాంగ్రెస్ పార్టీలో ఆదివారం కండువా కప్పు కున్నారు. వీరితో, కిషన్ రావుపెట్ సత్యనారాయణ రావు,కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల మల్లయ్య పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కండువాకప్పి పార్టీ లొకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క కమిట్మెంట్ ను చూసి పార్టీ లోకి వసస్తున్నారు అని పార్టీ లోకి వచ్చినవారికి సహాయాసహకారాలు వుంటాయని ప్రతిఒక్క నాయకుడు ప్రజలకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టెట్ ఫీజు వెంటనే తగ్గించాలి

- తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు
- గొట్టే నాగరాజు యాదవ్

టి మీడియా, మార్చి 24, హుజూర్ నగర్ :

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడం చాలా బాధాకరమని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ అన్నారు. గత సంవత్సరం రెండు పేపర్ల కలిపి 400 ఫీజు నిర్ణయించారు. తాజా నోటిఫికేషన్ లో ఒక పేపర్ కు దరఖాస్తు చేసుకుంటే వెయ్యి రూపాయలు రెండు పేపర్లకు రెండు వేలు చెల్లించాలని ప్రకటించిందని, ఇప్పటికే నిరుద్యోగులు ఉద్యోగాలు లేక జీతాలు రాక ఇబ్బంది పడుతుంటే ఇలా అప్లికేషన్ ఫీజులు పెంచి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నదని అన్నారు.ఎలక్షన్ సమయంలో పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు భారీగా ఫీజలు వసూలు చేయటం ఏమిటని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టెట్ ఫీజును తగ్గించాలని అన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం

టీ మీడియా, మార్చి 24, గోదావరిఖని : శ్రీ శాతవాహన విద్యానికేతన్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లి 1989టు2023 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనము ఆదివారం మారేడుపాక లోని శ్రీ శాతవాన విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శాతవాహన విద్యానికేతన్ ప్రిన్సిపాల్ విద్యారత్న అవార్డు గ్రహీత పుర వెంకట మాధవరావు, పరిమళ మేడం ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి సత్కరించారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువు నేర్పిన గురువులను స్మరించుకుని అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం కమిటీ కన్వీనర్ సాంబారి రాజేష్ ఆధ్వర్యంలో గోపు రవీందర్ రెడ్డి అధ్యక్షతన వహించగా మహిళ కమిటీ ఇన్చార్జిగా మెండే లక్ష్మి,కమిటీ మెంబర్లు రమణ రెడ్డి, రమేష్,నాగమణి, సుధాకర్,బిల్ల తిరుపతిరెడ్డి, రాజేందర్,ఓ. నర్సింగరావు, అరుణ, భాగ్యలక్ష్మి, కంది నాగరాజు, భాస్కర్ చంద్రమౌళి చక్రపాణి వసంత వేణుగోపాల్, శ్రీనివాస్, రేణుక, రాధా,నిర్మల,నతాడి సుధాకర్, కె.లక్ష్మణ్, తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కిడ్నాప్ గురైన 300 మంది విద్యార్థుల విడుదల

టీ మీడియా, మార్చి 24,అబూజ: రెండు వారాల క్రితం నైజీరియన్ పాఠశాల నుండి కిడ్నాప్‌కు గురైన సుమారు 300 మంది విద్యార్థులను ఆదివారం విడుదల చేశారు. వాయువ్య రాష్ట్రమైన కడునాలోని మారుమూల గ్రామంలోని ఓ పాఠశాల నుండి వారు కిడ్నాప్‌కు గురైనట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ అంశంపై కడునా రాష్ట్ర గవర్నర్ ఉబా సని ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే విద్యార్థుల వివరాలను వెల్లడించలేదు. విద్యార్థులను క్షేమంగా విడుదల చేసేందుకు యత్నించిన నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర నైజీరియాలో పాఠశాలల నుండి విద్యార్థుల అపహరణలు సర్వ సాధారణంగా జరుగుతుంటాయి. 2014 నుండి బోర్నో రాష్ట్రంలోని చిబోక్ గ్రామంలో సాయుధ దుండగులు 200 మందికి పైగా విద్యార్థినులను కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే.